ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 21.08.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ మూడు రోజుల రష్యా పర్యటనలో భాగంగా ఈరోజు మాస్కోలో రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో సమావేశం అవుతారు.
2. ఈ ఏడాది జూన్ లో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంస్థ EPFO లో కొత్తగా 21 లక్షల 89 వేల మంది సభ్యులు చేరారని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది.
3. ఆన్లైన్ గేమింగ్ ప్రోత్సాహం, నియంత్రణ బిల్లును లోక్ సభ నిన్న ఆమోదించింది.
4. ఈనెల 29 నుండి బీహార్‌లో జరిగే పురుషుల ఆసియా కప్ కోసం 18 మంది సభ్యుల జట్టును హాకీ ఇండియా ప్రకటించింది.

## JAISHANKAR LAVROV MEET

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ మూడు రోజుల రష్యా పర్యటనలో భాగంగా ఈరోజు మాస్కోలో రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో సమావేశం అవుతారు. భారత్, రష్యా మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చే సే కీలక దౌత్య కార్యక్రమంలో పాల్గొంటారు. ఆర్థిక సార్వభౌమత్వాన్ని కాపాడేం దుకు, ద్వైపాక్షిక వాణిజ్యంలో జాతీయ కరెన్సీల వినియోగాన్ని ఆంక్షలు విధించే దేశాల నుండి స్వతంత్రంగా పనిచేసే రవాణా , లాజిస్టిక్స్, ఆర్థిక వ్యవస్థలను అభివృద్ధిపై ప్రధాన దృష్టి సారిస్తారు. ఉక్రెయిన్ వివా దం, ఆఫ్ఘనిస్తాన్‌లో పరిస్థితి ,

పాలస్తీనా-ఇజ్రాయెల్ ఘర్షణతో సహా అంతర్జాతీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చిస్తారు. భారత్-రష్యా సంబంధాల బలోపేతం దిశంగా ఈ సమావేశం సాగనుంది.

NSD

**జైశంకర్-IRIGC**

భారత్-రష్యా మధ్య గత నాలుగు సంవత్సరాలలో, ద్వైపాక్షిక వాణిజ్యం ఐదు రెట్లు పెరిగిందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు . 2021లో 13 బిలియన్ డాలర్లు ఉండగా, 2024-25లో 68 బిలియన్ డాలర్లకు పెరిగిందని మంత్రి తెలిపారు. నిన్న మాస్కోలో జరిగిన భారత్-రష్యా ఇంటర్-గవర్నమెంటల్ కమిషన్ ఫర్ ట్రేడ్ , ఎకనామిక్, సైంటిఫిక్, టెక్నలాజికల్, కల్చరల్ కోఆపరేషన్ 26వ సదస్సుకు రష్యా ఉప ప్రధానమంత్రి డెనిస్ మంతురోవ్‌తో కలిసి జైశంకర్ అధ్యక్షత వహించారు.

**S/B-జైశంకర్**

NSD

**PM BIHAR-WB VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి బీహార్‌లోని గయలో దాదాపు 13 వేల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఉత్తర, దక్షిణ బీహార్ మధ్య అనుసంధానాన్ని పెంచే గంగా నదిపై అవుంటా-సిమారియా వంతెన ప్రాజెక్టును ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ప్రయాణీకుల ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు సరుకు రవాణాను పెంచే జాతీయ రహదారి-31లో నాలుగు లేన్ల రహదారి భక్తియార్‌పూర్ నుండి మోకామా ను ప్రారంభిస్తారు. ముజఫర్‌పూర్‌లో హోమి భాభా క్యాన్సర్ హాస్పిటల్ , పరిశోధనా కేంద్రాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. గయ , ఢిల్లీ మధ్య అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్‌ను, వైశాలి, కోడెర్మా మధ్య బుద్ధిస్ట్ సర్క్యూట్ రైలును మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు.

పశ్చిమ బెంగాల్ పర్యటన లో నరేంద్రమోదీ 5,200 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. కోల్‌కతాలో కొత్తగా నిర్మించిన మెట్రో రైలు సేవలను జెండా ఊపి ప్రారంభిస్తారు. హౌరా , పరిసర గ్రామీణ ప్రాంతాలు , కోల్‌కతా మధ్య అనుసంధానాన్ని పెంచే 1,200 కోట్ల రూపాయల విలువైన 7.2 కిలోమీటర్ల పొడవైన ఆరు లేన్ల ఎలివేటెడ్ కోనా ఎక్స్‌ప్రెస్ వేకు నరేంద్రమోదీ శంకుస్థాపన చేస్తారు.

NSD

## ASHWINI VAISHNAW-SPECIAL TRAIN

దీపావళి, ఛత్ పండుగల సందర్భంగా 12 వేల ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. జనరల్ క్లాస్ ప్రయాణికుల సౌలభ్యం కోసం ఢిల్లీ , గయ , సహర్సా, అమృత్సర్ , ఛప్రా, ముజఫర్‌పూర్ , హైదరాబాద్‌లను అనుసంధానించే లా నాలుగు కొత్త అమృత్ భారత్ రైళ్లను ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. నవంబర్ 17 - డిసెంబర్ 1 మధ్య తిరుగు ప్రయాణాలతో అక్టోబర్ 13 - 26 మధ్య ప్రయాణించే ప్రయాణీకులకు రాకపోకల ప్రయాణ ఛార్జీలపై 20 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు మంత్రి వివరించారు.

**సౌండ్ బైట్ ... వైష్ణవ్**

NSD

### ONLINE GAMING BILL

ఆన్లైన్ గేమింగ్ ప్రోత్సాహం , నియంత్రణ బిల్లును లోక్ సభ నిన్న ఆమోదించింది. ఈ బిల్లు ఈ-స్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమ్‌లను ప్రోత్సహిస్తుంది. అదే సమయంలో , హానికరమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ సేవలు, వాటి ప్రకటనలు, వాటికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలను ఈ బిల్లు నిషేధిస్తుంది. అలాగే ఈ రంగంలో విధాన పరమైన మద్దతు , వ్యూహాత్మక అభివృద్ధి , నియంత్రణల పర్యవేక్షణకు ఆన్లైన్ గేమింగ్ అథారిటీని నియమించే నిబంధన ఈ బిల్లులో ఉంది. ఈ బిల్లు వ్యక్తులను ముఖ్యంగా యువతను ఈ తరహా ఆటల దుష్ప్రభావాల నుంచి రక్షిస్తుంది. ఈ బిల్లును లోక్ సభలో ప్రవేశ పెడుతూ ఎలక్ట్రానిక్స్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వనీ వైష్ణవ్.. గడచిన పదకొండేళ్లలో డిజిటల్ టెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందిందన్నారు.

ఆన్ లైన్ మనీ గేమింగ్ సమాజానికి పెనుముప్పుగా పరిణమించిందని, ఇది ఆర్థిక మోసాలకు దారితీస్తోందని అన్నారు.

NSD

## RUSSIA- INDIA

భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతోందని, వైవిధ్యభరితమైన విదేశాంగ విధానంతో ఆర్థిక శక్తిగా మారిందని రష్యా ప్రశంసించింది. న్యూఢిల్లీలో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో భారత్ లోని రష్యన్ రాయబారి ఛార్జ్ డి అఫైర్స్ రోమన్ బాబుష్కిన్ మాట్లాడుతూ ... రష్యా, భారత్ పరస్పర సహకారంతో కలిసి ముందుకు వెళుతున్నాయని, ఉక్రెయిన్ పరిస్థితిపై రెండు దేశాల అధిపతుల మధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణల గురించి ఆయన ప్రస్తావించారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ప్రస్తుత మాస్కో పర్యటనతో సహా ఈ ఏడాది చివరి లో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ లో పర్యటించేలా ప్రణాళికా సిద్ధం చేస్తున్నామన్నారు.

NSD

**RADHAKRISHNAN – NOMINATION**

ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్ నిన్న పార్లమెంట్ హౌస్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జె.పి. నడ్డా, కిరెన్ రిజిజు , ఎన్డీఏ మిత్రపక్షాల నాయకులు ఎల్జేపీ (ఆర్)కి చెందిన చిరాగ్ పాశ్వాన్ , జెడి (యు)కి చెందిన రాజీవ్ రంజన్ సింగ్ , ఎన్సీపీకి చెందిన ప్రఫుల్ పటేల్ తదితరుల సమక్షంలో రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేశారు. ప్రతిపక్ష ఇండి కూటమి తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపింది. ఈరోజు నామినేషన్ వేస్తారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక వచ్చే నెల 9న జరుగుతుంది.

NSD

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 31 వ తేదీ ఆధివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 125వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

## UIDAI-STARLINK

ఆధార్ ఆధారిత వినియోగదారుల వెరిఫికేషన్ కోసం భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ UIDAI ప్రైవేట్ ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ స్టార్‌లింక్‌తో కలిసి పని చేస్తుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది ఆధార్ ప్రామాణీక తను, మన దేశ డిజిటల్ మౌలిక సదుపాయాలు, విశ్వసనీయతను పెంచుతుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆధార్ వినియోగదారులకు ఆధార్ లో వచ్చే సమస్యల పరిష్కారం ఇప్పుడు మరింత వేగవంతమవుతుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

## EPFO-PAYROLL DATA

ఈ ఏడాది జూన్ నెలలో "ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంస్థ" EPFO లో కొత్తగా 21 లక్షల 89 వేల మంది సభ్యులు చేరారని కంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నెలలో దాదాపు 10 లక్షల 62 వేల మంది కొత్త సభ్యులు చేరారని, 2025 మే నెలలో కంటే 12.68 శాతం పెరుగుదల తో పాటు గత సంవత్సరం జూన్‌తో పోలిస్తే 3.61 శాతం పెరుగుదల కనిపించిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. 18-25 ఏళ్ల వయస్సు వారు దాదాపు 6 లక్షల 39

వేల మంది కొత్త స భ్యులు చేరారని, మూడు లక్షలకు పైగా కొత్త మహిళా స భ్యులు చేరారని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

**IMD**

గుజరాత్ ప్రాంతంలో ఈరోజు అతి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. సౌరాష్ట్ర , కచ్‌లలో అతి భారీ వర్షపాతం నమోదవుతుందని IMD తెలిపింది. మహారాష్ట్ర , ఈశాన్య ప్రాంతాలలో వచ్చే రెండు మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. రేపటి వరకు బీహార్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తరాఖండ్, కొంకణ్, గోవాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూ కాశ్మీర్ , లడఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, బీహార్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో రాగల మూడు రోజుల పాటు ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

## HOCKEY - MEN'S ASIA CUP

ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 7 వరకు బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరి గే పురుషుల ఆసియా కప్ కోసం హాకీ ఇండియా 18 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. జపాన్, చైనా, కజకిస్తాన్ లతో పాటు భారత్ పూల్ Aలో ఉంది. ఆగస్టు 29న చైనాతో జట్టు తన ఆటను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత ఆగస్టు 31న జపాన్‌తో, సెప్టెంబర్ 1న కజకిస్తాన్‌తో మ్యాచ్‌లు ఆడుతుంది. హర్మన్‌ప్రీత్ సింగ్ భారత పురుషుల హాకీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. భారత పురుషుల జట్టు కోచ్ క్రెయిగ్ ఫుల్టన్ మాట్లాడుతూ .... అనుభవం ఉన్న జట్టును ఎంపిక చే శామని అన్నారు. ఈ టోర్న మెంట్ బెల్జియం , నెదర్లాండ్స్ లో జరిగే FIH హాకీ ప్రపంచ కప్ 2026కి అర్హత సాధించేందుకు దోహదపడుతుందని కోచ్ తెలిపారు.

NSD

**SJ MP-II 21.08.2025**

**JAISHANKAR LAVROV MEET**

In a key diplomatic engagement aimed at reinforcing the special privileged strategic partnership between India and Russia, External Affairs Minister Dr S Jaishankar will meet Russian Foreign Minister Sergey Lavrov in Moscow today. The talks are expected to cover a wide spectrum of bilateral, regional, and global issues, with a strong emphasis on economic resilience and multipolar cooperation. A major focus will be on developing transportation, logistics, and financial systems that operate independently of countries imposing sanctions-an effort to safeguard economic sovereignty and expand the use of national currencies in bilateral trade. The Ministers are also expected to review progress in agricultural, scientific-technical, and infrastructure collaboration, while outlining the schedule for upcoming high-level contacts. On the global front, Jaishankar and Lavrov will exchange views on pressing international developments, including the evolving security architecture in the Asia-Pacific, the conflict in Ukraine, the situation in Afghanistan, and the ongoing Palestinian-Israeli confrontation.

The meeting comes at a time when both nations are seeking to deepen political dialogue across bilateral and multilateral platforms, including the UN, BRICS, SCO and G20. The meeting is seen as a reaffirmation of the strategic depth of Indo-Russian ties and a step towards enhancing cooperation in a rapidly shifting geopolitical landscape.

<>**IANS/0432HRS**

**GAURAV P-I 20.08.2025**

**PM BIHAR-WB VISIT**

Prime Minister Narendra Modi will visit Bihar and West Bengal on $22^{nd}$ of this month. During the visit, the Prime Minister will lay the foundation stone and inaugurate multiple development projects worth around 13 thousand crore rupees at Gaya in Bihar. Mr. Modi will inaugurate Aunta-Simaria bridge project on River Ganga that will enhance connectivity between North and South Bihar. He will also inaugurate the four-lane Bakhtiyarpur to Mokama section of NH-31 which will ease congestion, reduce travel time, and enhance passenger and freight movement.

In a major boost to health infrastructure, the Prime Minister will inaugurate the Homi Bhabha Cancer Hospital and Research Centre at

Muzaffarpur. This state-of-the-art facility will provide advanced and affordable cancer care to patients in Bihar and neighbouring states, reducing the need to travel to distant metros for treatment. He will also lay the foundation stone for a series of urban infrastructure projects worth around 1,260 crore rupees. Mr Modi will flag off the Amrit Bharat Express between Gaya and Delhi, and the Buddhist Circuit Train between Vaishali and Koderma.

During his visit to West Bengal, Mr Modi will lay the foundation stone and inaugurate multiple development projects worth over 5,200 crore rupees. He will also flag off metro train services on the newly constructed sections in Kolkata. Mr Modi will also lay the foundation stone of 7.2 kilometre long six-lane elevated Kona Expressway worth over 1,200 crore rupees. This intiative will enhance connectivity between Howrah, the surrounding rural areas, and Kolkata.

**<><>SHIVANG/PALLAVI/2103 HRS**

**SJ MP-1 21.08.2025**

**RUSSIA- INDIA**

Russia has lauded India's stature as a global power and called it a leading economic power with diversified foreign policy. Addressing a press briefing in New Delhi, Russian Charge d'Affaires in India, Roman Babushkin said that Russia and India have mutual interests and have consistently found ways to cooperate in line. He said that relations between both the countries are expanding and uninterrupted. The Russian Embassy official also mentioned the two phone calls between two nation heads on the situation in Ukraine. He added that engagements, including the current visit of External Affairs Minister Dr S Jaishankar to Moscow are setting the stage for the future visit of President Putin to India by the end of this year.

**S/B- Roman Babushkin**

**https://x.com/ANI/status/1958071268592296166**

**<><>AMAN/1345**

SJ MP-I 21-08-2025

**ASHWINI VAISHNAW-SPECIAL TRAIN**

Railway Minister Ashwini Vaishnaw announced that 12,000 special trains will be operated on the occasion of Diwali and Chhath festivals. This

announcement comes after he held discussions with the Bihar NDA leaders. He said that after discussions with state leaders about the travel needs of the people, the ministry worked out not only new trains but several other schemes and infrastructure projects. The Minister said four new Amrit Bharat trains will be launched to connect Delhi and Gaya, Saharsa and Amritsar, Chhapra and Delhi, as well as Muzaffarpur and Hyderabad for the convenience of general class passengers. In Delhi, Bihar NDA leaders met Union Railway Minister Ashwini Vaishnaw to review railway arrangements for the upcoming Diwali and Chhath festivals. The Minister further explained that passengers traveling between October 13 and 26, with return journeys between November 17 and December 1, will get confirmed tickets along with a 20 per cent discount on return fares, under a new experimental scheme.

NET/0542/HRS

**SKS::RZ NP-I 20.08.2025**

**JAISHANKAR-IRIGC**

External Affairs Minister Dr S Jaishankar has said that over the last four years, India-Russia bilateral trade in goods has increased, more than five-fold from 13 billion dollars in 2021 to 68 billion dollars in 2024-25. Co-chairing the 26th Session of the India-Russia Inter-Governmental Commission for Trade, Economic, Scientific, Technological, and Cultural Cooperation (IRIGC-TEC) in Moscow today with first Deputy Prime Minister of Russia Denis Manturov, Dr Jaishankar said, but a major trade imbalance has accompanied the growth and it has increased from 6.6 billion dollars to 58.9 billion which is about nine times. He stressed the need to address it urgently.

**S/B-JAISHANKAR**

**<><><>**

**ANUPAM/ 2149 HRS.**

**SJ MP-I 21-08-2025**

**EPFO-PAYROLL DATA**

The Employees' Provident Fund Organization (EPFO) has recorded all time highest net addition of 21.89 lakh members during the month of June this year. The figure represents an increase of 9.14 per cent, marking the highest recorded addition since payroll data tracking began in April 2018. In a statement, Ministry of Labour and Employment informed that around 10 lakh 62 thousand new subscribers have been enrolled in this month,

representing a 12.68 per cent increase over May 2025 and a growth of 3.61 per cent compared to June previous year. The Ministry stated that around 6 lakh 39 thousand new subscribers were added in the 18-25 age group. Further, more than three lakh new female subscribers joined the EPFO, reflecting an increase of increase of approximately 15 per cent, compared to the previous month.

**<><>CB/PALLAVI/0448 HRS**

**SJ MP-I 21.08.2025**

**UIDAI-STARLINK**

The Unique Identification Authority of India (UIDAI) has collaborated with a private satellite based internet service provider Starlink for seamless Aadhaar based customer verification. In a statement, the Ministry of Electronics and IT said that the use of Aadhaar authentication by a global satellite internet provider demonstrates the scalability and reliability of India's digital infrastructure. It added that this collaboration emphasizes how Aadhaar can enable innovation in service delivery while ensuring transparency and accountability. Referring to Aadhaar as a catalyst of ease of living and ease of doing business, the Ministry said that its face authentication solution is now gaining momentum faster due to its ease of usage and convenience for Aadhaar number holders.

**<><>/PALLAVI/0451HRS**

**SJ MP-II 20.08.2025**

**HOCKEY - MEN'S ASIA CUP**

Hockey India has announced the 18-member Indian men's squad for the upcoming Men's Asia Cup, which will be held in Rajgir, Bihar from August 29 to September 7. India is placed in Pool A along with Japan, China, and Kazakhstan. The team will begin its campaign against China on August 29, followed by matches against Japan on August 31 and Kazakhstan on September 1. Veteran drag-flicker Harmanpreet Singh will continue to lead the Indian men's hockey team as captain. The squad features a balanced mix of experienced players across all positions.

Speaking about the squad selection, Indian men's team coach Craig Fulton said the team was picked for its experience and ability to perform under pressure. He highlighted the importance of the Asia Cup as a World

Cup qualifier and expressed confidence in the squad's balance, leadership, and unity across all departments. The tournament also serves as a qualifier for the FIH Hockey World Cup 2026 in Belgium and the Netherlands.

**MAYUR/NET/0302 HRS**

**SJ MP-I 21.08.2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued a red colour warning for extremely heavy rainfall over Gujarat region today. The IMD said that heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall is expected over Saurashtra and Kutch today. It also forecast heavy to very heavy rainfall at isolated places over Maharashtra and North-Eastern parts of the country for the next two to three days. Heavy rainfall is also likely over Bihar, Chattisgarh, Rajasthan, Jharkhand, Madhya Pradesh, Odisha, Uttarakhand, Konkan and Goa till 22nd of this month.

The weather department said that thunderstorms along with lightning and gusty winds are very likely at isolated places over Jammu and Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Bihar, Jharkhand, Odisha, Telangana, West Bengal and Sikkim for the next three days.

**<><>AMAN/RISHU/0615 HRS**